జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

స్పెషల్ ఎడిషన్

Epaper.Edisangathi.com

సంపుటి: 2 - సంచిక: 252 | 8 మే 2024 | బుధవారం | 4 పేజీలు



## ఆర్మూర్ రైతుల..

# అండతోనే ఎదిగా..

◆ ఆర్మూర్ రోడ్ షోలో సీఎం రేవంత్ రెడ్డి ◆ ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాకు భారీగా తరలివచ్చిన ◆ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ◆ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాను ◆ ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేస్తా

◆ జీవన్ రెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించండి

(జాన రమేష్, ఇదీ సంగతి, ఆర్మూర్)

2021లో ఆర్మూర్‌లో రైతు దీక్షతో తాను పీసీసీ అధ్యక్షుడిని సీఎం అయ్యానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార రోడ్డు షోలో పాల్గొనడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆలూరు బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో వచ్చిన ఆయన ఆర్మూర్ గోల్ బంగ్లా మీదుగా రోడ్ షో లో ప్రజలకు అభివాదం చేస్తూ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న సీసా కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం ఉత్సాహంగా కొనసాగింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి 16 కోట్లతో నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.2014 ఎన్నికల్లో బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని హామీ ఇచ్చిన కవిత జిల్లా ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నిజామాబాద్ ప్రజలను మోసం చేసిన కవితను గత పార్లమెంట్ ఎలక్షన్‌లో 100కు పైగా రైతులు నామినేషన్ వేసి చిత్తుగా ఓడించిన ఘనత ఆర్మూర్ రైతులకే దక్కుతుందన్నారు. నిజామాబాద్ సమస్యల పరిష్కారం కావాలంటే ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఆగస్టు 15 లోపు రైతుల ఖాతాలో రైతుబంధు డబ్బులు వేసే బాధ్యత నాదేనని, లేదంటే ముక్కు నేలకు రాస్తానన్నారు. లేదంటే కేసీఆర్ ముక్కుతో వస్తావా అంటూ సవాల్ విసిరారు. సిద్దుల గుట్ట సాక్షిగా రైతులకు రుణమాఫీ చేస్తానని మాట ఇస్తున్నట్టు వెల్లడించారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ లావణ్య శ్రీనివాస్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌కు..

# సీఎం వరాల జల్లు



ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ నగరానికి బుధవారం వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపిస్తే మహిళా డిగ్రీ కాలేజీ ఇంజనీరింగ్ కాలేజీ రింగ్ రోడ్డు లతో పాటు స్మార్ట్ సిటీ వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని బయ్యారం ఉక్కు కర్మాగారం రైల్వే కోచ్ పసుపు బోర్డు స్మార్ట్ సిటీ రింగ్ రోడ్డు లు ఇవ్వకుండా గాడిద గుడ్డు ఇచ్చారని అలాంటి మోడీ ఈసారి మళ్ళీ వోట్లు ఎలా వేస్తామన్నారు. కర్రు కాల్చి వాత పెట్టకపోతే ఎలా అన్నారు. ప్రజాస్వామ్య దేశంఇప్పుడు నియంత పాలన వైపు వెళు_ందన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే కుట్ర జరుగుతుందని యస్సీ ఎస్టీ బీసీ ల రిజర్వేషన్ లు రద్దు చేయడానికి రాజ్యాంగం మార్చేస్తామని బీజేపీ కుట్ర చేస్తుందన్నారు.

జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

స్పెషల్ ఎడిషన్

Epaper.Edisangathi.com

సంపుటి: 2 - సంచిక: 252 | 8 మే 2024 | బుధవారం | 4 పేజీలు

## చెక్‌పోస్టులు, నిఘా బృందాల పనితీరును పరిశీలించిన అబ్జర్వర్



(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు వీలుగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు డీ.ఎం. నెమ్జీ విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను సందర్శించడంతో పాటు నిఘా బృందాల (ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి టీం) పనితీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలిస్తున్నారు. పోలింగ్ కు సమయం సమీపించడంతో తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే బుధవారం మాధవనగర్ లో కొనసాగుతున్న చెక్ పోస్టు తనిఖీ చేశారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఎంత మొత్తంలో అక్రమ నగదు, వస్తువులు, మద్యం నిల్వలు స్వాధీనం చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న నిఘా బృందాల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలింగ్ కు సమయం సమీపించిన నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు నగదు, మద్యం పంపిణీ జరిగే అవకాశాలు ఉన్నందున గట్టి నిఘా కొనసాగించాలని అబ్జర్వర్ సూచించారు. ముఖ్యంగా సాధారణ సమయాలకంటే ప్రస్తుతం పెద్ద మొత్తంలో మద్యం రవాణా జరిగే అవకాశాలు ఉన్నందున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.



## ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి

(సూరన్నగారి నర్సాగౌడ్, ఇదీ సంగతి)

ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలకు పార్లమెంట్ ఎలక్షన్ ద్వారా బుద్ధి చెప్పాలని మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల అన్నారు. నేడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 40 వ డివిజన్ గౌతమ్ నగర్ ఆటో స్టాండ్ నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే ఢిల్లీలో సైతం ప్రశ్నించే గొంతు మనదవుతుందని అన్నారు. 6 గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే, బిజెపి ఎంపీ అరవింద్ పశు బోర్డు పేరుతో మోసం చేసి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమి చేయలేకపోయారని విమర్శించారు. ప్రజలు ఆరు గారంటీల పేరుతో మోసపోయామని తెలుసుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాల ద్వారా నిరుపేద ప్రజలకు అండగా ఉండేది. అవి ప్రస్తుతం కనుమరుగైన పరిస్థితి



నెలకొందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రౌడీ రాజ్యం రాజ్యమేలుతుందని, రైతు రాజ్యం ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండునీతు కిరణ్, 40వ డివిజన్ అధ్యక్షులు మెతుకు శివకుమార్, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాగూర్, సత్య ప్రకాష్, రవి చందర్ తడ్కల్ శ్రీను, గాండ్ల లింగం, గోవింద్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బీజేపీ,ఆర్ఎస్ఎస్ ఎన్డీఏలను ఓడించండి

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

ప్రజా వ్యతిరేక బీజేపీ,ఆరెస్సెస్, ఎన్డీఏలను ఓడించాలని దిసీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు.నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం రాజకీయ లబ్ది పొందడానికి పూనుకున్నారని అన్నారు బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని అన్నారు బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ జిల్లా నాయకులు వెంకన్న సాయగౌడ్ మురళి సాయిబాబా కిషన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందల్ వాయి టోల్ ప్లాజా వద్ద ఆగిన కెసిఆర్







**(ఇందల్‌వాయి,ఇదీసంగతి)**

లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి నిజామాబాద్ వచ్చిన మాజీ సీఎం కెసిఆర్ మంగళవారం సాయంత్రం కామారెడ్డికి బయలుదేరారు. ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఓ హొటల్ లో కాసేపు ఆగారు. టోల్ ప్లాజా వద్ద ఓ హొటల్ లో పకోడీ తిన్నారు అంతరం టి తాగారు. అభిమానంతో తనను కలిసిన స్థానికులను ఆప్యాయంగా పలకరించారు.

# ముగిసిన అదనపు ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్





**(నిజామాబాద్ ఇదీసంగతి)**

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన అదనపు ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ మంగళవారం నాటితో ముగిసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో వరుసగా రెండవ రోజైన మంగళవారం సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అదనపు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్ల రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి తరపున ప్రతినిధులు హాజరయ్యారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ జిల్లాలో గల ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ల సెకండ్ ర్యాండమైజేషన్ సోమవారం పూర్తి కాగా, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో కమిషనింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తిన ఈవీఎంల స్థానంలో అదనంగా కేటాయించబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు మంగళవారం రెండవ విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించారు. కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బీ.యూలు 4, సీ.యూలు 27, వివి.ప్యాట్లు 4 అదనంగా కేటాయించగా, జగిత్యాల సెగ్మెంట్ పరిధిలో బీ.యూలు 4, సీ.యూలు 22, వివి.ప్యాట్లు 4 అదనంగా కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ అదనపు సీ.యూ లు సెక్టోరల్ అధికారుల వద్ద రిజర్వ్ లో ఉంచడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్ లో ఉండే సీ.యూలను సమకూరుస్తారని కలెక్టర్ తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్‌లు,పాల్గొన్నారు.

# గోవులను కాపాడడంలో మోడీ సర్కార్ విఫలం

నిజామాబాద్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి కోటగిరి శ్రీనివాస్




**(నిజామాబాద్ ఇదీసంగతి)**

గోవులను కాపాడడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి కోటిగిరి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. హిందుత్వం , హిందూ రక్షణ, గోవుల రక్షణ కోసం బిజెపి పార్టీ పనిచేస్తుందని గొప్పలు చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న గోమాత రక్షణ ఏది, ఎందుకు ప్రత్యేక చట్టాలను తీసుకు రావడం లేదు అదే హిందువులకు బహిరంగ చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. పదేళ్ల కాలంలో ఎన్నో సంస్కరణలు చేపట్టిన మోడీ గోవుల పట్ల ఎందుకు అశ్రద్ధగా వివరిస్తుందని ప్రశ్నించారు. బిజెపి మోడీ నిరంకుశ వైఖరికి నిరసనగా తాను ఈ పార్లమెంట్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా కాపాడుకోవాలని ఏకైక నినాదంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు.

# ఇటలీ కాంగ్రెసోళ్ళకి ఏటీఎంగా మారిన తెలంగాణ

## ◆ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ






**(నిజామాబాద్ ఇదీసంగతి)**

భారతీయ జనతా పార్టీ మహాజన సంపర్క్ అభియాన్ లో భాగంగా 20వ డివిజన్ ఎల్లమ్మగుట్ట స్థానిక కార్పొరేటర్ న్యాలం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది. అనంతరం స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి బిజెపి సంకల్ప పత్రాలు ఇంటింటికి పంచుతు ఓటు అభ్యర్థించడం జరిగింది,అనంతరం ధన్ పాల్ మాట్లాడుతు బిజెపి నరేంద్రమోదీ పుట్టిన పాపా సుకన్య సమృద్ధి యోజన పథకం నుండి పండు ముసలి వాళ్లకు ఆయుష్మాన్ భారత్ వరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని,దేశంలో, తెలంగాణలో బిజెపి ఎదుగుదల ఓర్వలేక ఈ ఇటలీ కాంగ్రెస్ నాయకులు బిజెపి పైన దుష్ప్రచారం చేస్తున్నారని, తెలంగాణ సోమ్మంతా ఇటలీ కాంగ్రెస్ నాయకులకు రేవంత్ దొచిపెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి తెలంగాణకు ఏమి చేసింది.అని రేవంత్ గాడిద గుడ్డు పెట్టుకొని తిరుగుతున్నాడని,ఓటుకు నోటు దొంగ రేవంత్ దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరాడు. కాంగ్రెస్ దొంగ హామీలపైన ప్రజల దృష్టి మళ్లించడానికి,బిజెపి పైన బురద చల్లే ప్రయత్నం చేస్తుంది. కానీ, ప్రజలు అన్ని గమనిస్తున్నారని,ప్రజలే కాంగ్రెస్ కి కర్రుకాల్చి వాత పెడతారని, తెలంగాణా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ని బొంద పెట్టడం ఖాయం అని అన్నారు. 13వ తేదీన జరిగే పోలింగ్ లో ఇందూర్ నగర ప్రజలందరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, కమలం పువ్వు పై ఓటు వేసి బిజెపిని,అరవింద్ పెద్ద మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండల సాగర్, కేసు లింగం, బెండ ప్రసాద్, విజయ్, ఓంప్రకాష్, గంగామణి, కళావతి వివిధ సంఘాల పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి రోడ్‌షో విజయవంతం చేయండి

- నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి
- ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి



(ఆర్మూర్, ఇదీసంగతి)

మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డీ రోడ్ లో సంక్షేమ పథకాలు, గ్యారంటీ పై సీఎం హామీ ఇస్తారని, వేలాది మంది తరలివచ్చి, విజయవంతం చేయాలని వినయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం ఆర్మూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జీ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డితో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు. అమిత్ షా నిజామాబాద్ పట్టణం లో నిర్వహించిన సభలో బిజెపి నిజ రూపం బయట పడింది.చక్కర కర్మాగారాలు ప్రారంభిస్తాం అని చెప్పిన అరవింద్ చక్కర కర్మాగారాలు సహకార రంగంలో ప్రారంభిస్తామని అమిత్ షా చెప్పడంతో వారి నిజ రూపం తెలిసింది. రైతులను మభ్య పెట్టేలా దాట వేసే ధోరణి లో అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయి.సహకార రంగంలో చక్కర కర్మాగారం నిర్వహిస్తే నిర్వహణ భారం రైతుల పడుతుంది.చక్కర కర్మాగారాలు ప్రభుత్వ నిర్వహణలో చేపట్టేందుకు పునః ప్రారంభించేందుకు సీఎం రేవంత్ రెడ్డీ మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు.స్పష్టమైన ప్రకటన చేసింది. పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేస్తామని అమిత్ షా చెప్పడం ఐదేళ్ల నుండి ఏర్పాటు చేయలేదనే విషయాన్ని ఒప్పుకుంటున్నారు.స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.రైతు బంధు అమలు చేస్తున్నాం. రైతులకు సంబందించిన అంశాలు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణ మాఫీ చేయడం లో కూడా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ రైతు పక్ష పాతి. బిజెపి రైతులు, రైతు కూలీల పట్ల వివక్ష తో పనిచేస్తుంది.బడా వ్యాపార వేత్తలకు లక్షల కోట్లు మాఫీ చేసింది. దశాబ్ద కాలం లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయలేదు.లక్కమ్ పల్లి సెజ్ లో వ్యవసాయ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఆర్మూర్, బాల్కొండ నియోజక వర్గాల్లో అత్యదిక మెజారిటీ తో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆర్మూర్ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 5.30 గంటల నుండి ప్రారంభమయ్యే రోడ్ షో తో పాటు, నిజామాబాద్ పట్టణం లో రోడ్ షోకు వేలాదిమంది హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

# కేసీఆర్ కు ఘన సన్మానం చేసిన మాజీ ఎమ్మెల్యే బిగాల





(నిజామాబాద్, ఇదీ సంగతి)

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ లో బస్సు యాత్ర అనంతరం మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల నివాసంలో బస చేశారు. ఈ సందర్భంగా సోదరుడు బీఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ కో ఆర్డీనేటర్ మహేష్ బిగాల కలిసి కేసీఆర్ సన్మానించారు. తరువాత భారీ ఎత్తున తరలి వచ్చిన నాయకులు మరియు కార్యకర్తలతో దాదాపు రెండు గంటల పాటు కేసీఆర్ ఫోటోలు దిగి అందరిని పలకరించి కామారెడ్డి లో నిర్వహించే బస్సు యాత్రకు బయలుదేరారు.

# ఆర్యవైశ్య సోదరులతో కార్యకర్తల సమావేశం



(నిజామాబాద్, ఇదీ సంగతి)

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్ల మెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ గడుగు గంగాధర్ కేశవ వేణు రత్నాకర్ నహిని సుజన్ మరియు ఆర్యవైశ్య సోదరులతో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం కూడా జరిగింది.బీఆర్ఎస్ నాయకులు పార్టీని వీడి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో మరియు చేరారు. ఉప్పల శ్రీనివాస్ చెన్నగంగాదాస్ వేణు సాంబమూర్తి సిరణమహేష్ ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సోదరులు మోటూరు మురళి మోటూరి దహనంద్ బచ్చు పురుషోత్తం అమ్మిర్ శెట్టి రాజబాబు కొవ్వూరి జగన్ మాదాని శ్రీధర్ వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆర్యవైశ్య సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు మరియు అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్యవైశ్య సోదరులు తన వెంట ఉన్నారని ఆయన గుర్తు చేశారు పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదర సోదరీమణులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరడం జరిగింది..

# జీవన్ రెడ్డికే దళిత బహుజనుల మద్దతు



**మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య**

(నిజామాబాద్, ఇదీ సంగతి)

ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను కాపాడుకోవాలన్న మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రక్షణ కావాలన్నా కేంద్రంలో బిజెపిని గద్దె దించాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య పేర్కొన్నారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నే శ్రీధర్ రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సి మోహన్ రావు లతో కలిసి చెన్నయ్య విలేకరులతో మాట్లాడారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని దళిత బహుజనుల కు చెన్నయ్య విజ్ఞప్తి చేశారు. గతంలో ఎస్సీ ఎస్టీ ల చట్టాన్ని అవమానించడం తో పాటు రాజ్యాంగాన్ని మారుస్తాం అన్న బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఓటమికి మాలలంతా విస్తృత ప్రచారం చేయాలని చెన్నయ్య పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటం తో పాటు సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి దళిత సమాజాన్ని కె సి ఆర్ మోసం చేశారన్నారు. ఈసమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు,గోపోజు రమేష్, మన్నె శ్రీధర్ రావు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సి.మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి, జిల్లా నాయకులు దేవేందర్, సూర్య కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ షో లో భాగంగా భవానిపేట గ్రామానికి చెందిన నాయకులు



(కామారెడ్డి, ఇదీసంగతి)

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నిన్న జరిగిన మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు నిర్వహించిన కామారెడ్డి రోడ్ షో లో భాగంగా భవానిపేట ఉపసర్పంచ్ రమేష్ గౌడ్ భవానిపేట గ్రామానికి చెందిన నాయకులను కార్యకర్తలను తన వెంట తీసుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోకు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో భవానిపేట వార్డు మెంబర్లు సాయ గౌడ్ శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఇదీ సంగతి
జనం కోసం.. అక్షర సమరం

# పద్మశాలీలకు పెద్దపీట వేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌రే






**నిజామాబాద్ (ఇదీ సంగతి)**

కెసిఆర్ ప్రభుత్వంలో పద్మశాలి సంఘాలకు రూ .8 కోట్లకు పైగా ఇవ్వడం జరిగింది.బీడీ పెన్షన్లు, బతుకమ్మ చీరాల తయారు అప్పగించి ఉపాధి కల్పించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వాన్నిదిడ భారీ మెజార్టీతో బాజిరెడ్డి గోవర్దన్ గెలిపించుకుని అవకాశం మళ్ళీ వచ్చింది.బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ విజయ లక్ష్మి గార్డెన్స్ లో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆద్వర్యం లో పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కెసిఆర్ ప్రభుత్వంలో పద్మశాలీలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకున్నారు. పద్మ శాలి కులస్తులకు కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరాల తయారీ, బీడీ పెన్షన్లు ఇచ్చి ఆదుకున్నారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిజామాబాద్ అర్బన్ లో నేను ఎమ్మెల్యేగా పద్మశాలి సంఘాలకు రూ .8 కోట్లకు పైగా అభివృద్ధి నిధు లు ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బీడీ పెన్షన్లు బంద్, చీరల తయారీ బంద్, రైతుబంధు కళ్యాణ్ లక్ష్మి అన్నింటిని బంద్ చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు మొదలయ్యాయి. రైతు పంటలు ఎండి పోతున్నాయి . హైదరాబాదులో కరెంటు లేక సాఫ్ట్వేర్ రంగం కుప్పగోలుతుంది. అయినా పట్టించుకునే నాధుడు కరువ య్యాడు.ఇప్పటికైనా ప్రశ్నించే గొంతును గెలిపించుకుంటే ఢిల్లీలో సైతం మాట్లాడే అవకాశం కలుగుతుంది. ఎంపీ అభ్యర్థి బాసిరెడ్డి గోవర్ధన్ నాలుగు సార్లు ఎమ్మె ల్యేగా గెలిచారు. జలది దగ్గరగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకున్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఉండేవి ప్రస్తుతం సంక్షేమ పథకాల హుసే ఎక్కడ కనిపించడం లేదు. బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలిపించాలి. అర్బన్ లో పద్మశాలీల సత్తా ఏంటో చూపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ ఎమ్మెల్సీ ఎల్వి రమణ, మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్,నగర పద్మశాలి సంఘం అధ్యక్షులు గజ్జెటి వెంకట నర్సయ్య ప్రధాన కార్యదర్శి ఎనగందుల మురళి,గుండయ్య,సత్యపాల్,పులగం హన్మాండ్లు ,యాదగిరి సిరిగాదా ధర్మపురి ,చింత మహేష్,భాస్కర్ ,నాగభూషణం, శివ, పూర్ణ,భూమేష్, రవి,మెగా శ్రీను మరియు పద్మశాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ చౌరస్తాలో జరిగే స్ట్రీట్ కార్నర్ మీటింగ్, హెలిప్యాడ్‌ని సందర్శించిన వినయ్ కుమార్ రెడ్డి





**ఆర్మూర్(ఇదీ సంగతి)**

రేపు సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్మూర్ లో జరిగే భారీ ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో జరిగే స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కి వస్తున్న సందర్భంగా హెలిప్యాడ్‌ని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ ,ఆర్మూర్ మండల ఎంపీపీ పస్కా నరసయ్య, ఆర్మీ మాజీ మున్సిపల్ చైర్మన్లు సంజయ్ సింగ్ బబ్లు, పండిత్ పవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నాభాయ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగ గౌడ్, కౌన్సిలర్లు రింగుల భూషణ్,లిక్కి శంకర్,రవి గౌడ్, ఆర్మూర్ పట్టణ నాయకులు రవికాంత్,చిట్టి రెడ్డి, ఎస్కే బబ్లు,రాజు భాయ్, పాల్గొన్నారు.

Published by **NARSA GOUD** on behalf of **IDEE SANGATHI** Publications Ltd., at H.No.12-64, Gouds Colony, (V) Khanapur, MDL&Dist.Nizamabad-503003, Telangana. and printed by him at SUPRIYA Offset Printers, Thumma Buchaiah Complex, Jawahar Road, Pusalagally, Nizamabad-503001, Telangana. **RNI Regd.No. TELTEL/2013/49476**. Phone: 9575696666,
Editor: **NARSA GOUD**, Responsible for selection of News under the PRB ACT.